ఆంధ్రప్రభ

రాజేంద్రనగర్

నార్సింగి । మణికొండ । రాజేంద్రనగర్ । అత్తాపూర్ । గండిపేట ।

మృత్తికాశాస్త్ర విభాగంలో పరిశోధనలకు

అవార్డుల ఎంపిక ప్రక్రియకు కమిటీ ఎన్నిక

కమిటీ సభ్యులను సన్మానిస్తున్న అధికారులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 8 (ప్రభ న్యూస్): భారత మృత్తికాశాస్త్ర సంఘం, న్యూఢిల్లీ ప్రతిఏటా వార్షిక సదస్సులో మృత్తికాశాస్త్ర విభాగంలో పీజీ అండ్ పీ హెచ్డీ విద్యార్థుల ఉత్తమ పరిశోధనలకు జోనల్ స్థాయిలో, జాతీయస్థాయిలో ప్రకటించే అవార్డుల ఎంపిక ప్రక్రియను నిర్వహించడానికి ఈ సంవత్సరానికి గాను భారత మృతికశాస్త్రసంఘం - హైదరాబాద్ చాప్టర్ ను ఎంపిక చేసింది. పీజీలో అత్యుత్తమ పరిశోధనలను చేసిన విద్యార్థులకు జోనల్ స్థాయిలో, పీహెచ్డీ లో అత్యుత్తమ పరిశోధనలను చేసిన విద్యార్థులకు జాతీయ స్థాయిలో ప్రకటించే అవార్డుల ఎంపిక ప్రక్రియను నిర్వహించడానికి కౌన్సిల్ ఐదుగురు సభ్యుల జడ్జి కమిటీని నియమించింది. సీనియర్ ప్రొఫెసర్, మృత్తికా శాస్త్ర విభాగం యూనివర్సిటీ హెడ్, భారత మృతికశాస్త్ర సంఘం అధ్యక్షురాలు అండ్ వర్సిటీ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జి.జయశ్రీ చైర్మన్ గా, డాక్టర్ కె. పవన్ చంద్రారెడ్డి (ప్రధాన శాస్త్రవేత్త) మెంబర్ సెక్రటరీగా వ్యవహరిస్తున్న కమిటీలో డాక్టర్ కులిగోడ్ (ధార్వాడ్), డాక్టర్ ఆర్.శ్రీనివాసన్ (బెంగళూరు) డాక్టర్ పి.బాలసుబ్రమణ్యం (కోయంబత్తూర్) సభ్యులుగా ఉన్నారు. ఈ అవార్డుల ఎంపిక ప్రక్రియను మంగళవారం వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్ లో నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొనడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, కేరళ నుండి వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. దీంట్లో ఎంపికైన విద్యార్థులకు జాతీయస్థాయిలో జరిగే వార్షిక సదస్సులో అవార్డులను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, విద్యార్థినీ, విద్యార్థులు, ఐసిఏఆర్ సంస్థల శాస్త్రవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న వై.శ్రీధర్

రాజేంద్రనగర్, అక్టోబర్ 8 (ప్రభ న్యూస్) : అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాల తో సంతోషంగా ఉండాలని రంగా రెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు. బుద్వేల్ రైల్వే స్టేషన్ కమ్యూనిటీ హాల్లో ప్రతిష్టించిన అమ్మవారిని జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, రాజేంద్రనగర్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పి మల్లేష్ యాదవ్, అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు విజయ్ కుమార్, జిల్లా ఓబీసీ కార్యదర్శి నెల్లుట్ల జగన్, రాజేంద్రనగర్ బీజేపీ జనరల్ సెక్రెటరీ వేణు, కిషోర్, నెల్లుట్ల నవీన్ పాల్గొన్నారు.

హర్యానాలో భాజపా గెలుపుతో

కాటేదాన్‌లో సంబరాలు

సంబరాలు చేసుకుంటున్న భాజపా నాయకులు

రాజేంద్రనగర్, అక్టోబర్ 8 (ప్రభ న్యూస్): హర్యానా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి విజయం సాధించి హర్యానాలో అధికారం చేపట్టబోతుందని మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హర్యానా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ దుందుభి మోగించడంతో కాటేదాన్ పార్టీ కార్యాలయం ప్రాంగణంలో బాణాసంచా కాల్చి, స్వీట్లు తినిపించుకొని నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోడీ సుస్థిర పాలనతోనే హర్యానా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని గ్రహించిన ప్రజలు భాజపాకు పట్టం కట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు అడికె జనార్ధన్, నర్సిరెడ్డినవారు, మురళీధర్ రెడ్డి, సంతోష్ గౌడ్ హనుమంత్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, రమేష్ రెడ్డి పాండు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

హర్యానాలో గెలుపుతో భాజపా సంబరాలు

రాజేంద్రనగర్, అక్టోబర్ 8 (ప్రభ న్యూస్): హర్యానాలో మరోసారి కమలం విజయం సాధించడంతో రాజేంద్రనగర్ లో సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ బీజేపీ ముచ్చటగా మూడోసారి అధికారాన్ని చేజిక్కుంచుకుంది. హైదర్ గూడ బీజేపీ కార్యాలయంలో అత్తాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాబాద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకొని విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ... రాబోయే మహారాష్ట్ర, జార్ఖండ్, ఢిల్లీలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ ఇదేవిధంగా విజయకేతనం ఎగురవేయడం జరుగుతుందని తెలిపారు. హర్యానా ప్రజలు మరోసారి ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరిచారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, జిల్లా సభ్యత్వం కో కన్వీనర్ మోంద్ర కొమురయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడెం సుధాకర్, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బీట్కూరి సిద్దేశ్వర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రావుల జగన్, బూత్ అధ్యక్షులు బీట్కూరి సతీష్, ఉమా శంకర్, గొల్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

పుప్పాలగూడ పోచమ్మ ఆలయంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా 6వ రోజు మహాలక్ష్మి రూపంలో అమ్మవారిని అలంకరించారు. అందులో భాగంగా కుంకుమార్చన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.
ప్రభ న్యూస్, గండిపేట..

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 23-09-2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	103942511648	దామ్లె అనిల్	తండ్రి దామ్లె అశోక్	12-11-155/7/1, భోద్దనగర్, వారాసిగూడ, హైదరాబాద్, తెలంగాణ, 500061	20/05/2024	152407.13
జూబ్లీహిల్స్	103942511646	నవీన్ పి ఖిమ్లాని	తండ్రి ప్రేమ్	5-9-1107, ఫ్లాట్ నెం.8 బ్లాక్- బి, హిమాయత్‌నగర్, జూలెలాల్ అపార్ట్‌మెంట్ కింగ్‌కోటి హైదరాబాద్ తెలంగాణ 500029	20/05/2024	199426.35
జూబ్లీహిల్స్	103942511694	వల్లూరి ఎస్ బాబు	తండ్రి వల్లూరి ఆనంద్‌రావు	ఫ్లాట్ నెం. 201, పిటి నెం. 66, క్లాసిక్స్ మెగా రెసిడెన్సీ, ప్రగతినగర్, మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ 500090	23/05/2024	896701.11
జూబ్లీహిల్స్	103942511519	ఎం మహేందర్	తండ్రి మల్కాపురం	12-2-823/సి/72/1, మెహిదీపట్నం, ఆసిఫ్‌నగర్, ఎస్ బి ఐ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ 500028	16/05/2024	196468.34
జూబ్లీహిల్స్	103942511452	బొడికె స్వర్ణలత	తండ్రి భాస్కర్	6-3-252/37/5/ఎ, రామకృష్ణా నగర్, మోర్ మెగా స్టోర్ నాంపల్లి, ఎర్రమంజిల్ కాలనీ, హైదరాబాద్ తెలంగాణ 500082	10/05/2024	500132.34
జూబ్లీహిల్స్	103942511420	నేహ పి ఖిమ్లాని	తండ్రి ప్రేమ్	5-9-1107, ఫ్లాట్ నెం.8 బ్లాక్- బి, హిమాయత్‌నగర్, జూలెలాల్ అపార్ట్‌మెంట్ కింగ్‌కోటి హైదరాబాద్ తెలంగాణ 500029	08/05/2024	154792.57
జూబ్లీహిల్స్	103942511526	బొల్లంపల్లి అర్ రెడ్డి		5-1-84/7 ఫ్లాట్ నెం. 204 జి కె ఎస్ అరుణోదయ ఎన్‌క్లేవ్, అక్షి నగర్, ఝాన్సీ హై స్కూల్ దగ్గర, కాప్రా, మల్లాపూర్, రంగారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి, తెలంగాణ 500076	16/05/2024	2185408.74
జూబ్లీహిల్స్	103942511421	కొట్టెడ వేణు	తండ్రి పోలునాయుడు	ఇంటి నెం. 32/ఎ, శివ గంగ కాలనీ, యాక్సిస్ బ్యాంక్ దగ్గర బహదూర్ గూడ మన్సూరాబాద్ కె. వి. రంగారెడ్డి తెలంగాణ 500074	08/05/2024	190142.37
జూబ్లీహిల్స్	103942511395	రావులపల్లి ఎస్ చంద్ర	తండ్రి రావులపల్లి	8-3-169/153, హబీబ్ ఫాతిమానగర్, సెయింట్ జోసఫ్ హై స్కూల్ దగ్గర, బాలానగర్, బోరబండ, కె.వి. రంగారెడ్డి హైదరాబాద్ తెలంగాణ 500018	06/05/2024	185095.77
జూబ్లీహిల్స్	103942511179	పెరవలి మేఘమాల	తండ్రి పి కిశోర్	8-3-228/565/1 4వ అంతస్తు, మాతృ మందిర్ ఖైరతాబాద్, రహమత్‌నగర్, హైదరాబాద్ తెలంగాణ 500045	19/04/2024	138586.69
జూబ్లీహిల్స్	103942511178	అల్లమూడి ఎస్ బాబు	తండ్రి అల్లమూడి	8-3-228/565/1 4వ అంతస్తు, రహమత్‌నగర్, బంగారు మైసమ్మ గుడి దగ్గర, ఖైరతాబాద్ హైదరాబాద్ తెలంగాణ 500045	19/04/2024	209872.70
జూబ్లీహిల్స్	103942511028	సాయి కె ఉపాధ్యాయ్	తండ్రి రాజేంద్ర	5-2-411/2, జాంబాగ్ నాంపల్లి, ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్ తెలంగాణ 500012	06/04/2024	187873.97
జూబ్లీహిల్స్	103942510394	పద్మా తివారి	తండ్రి మోహన్ లాల్ వ్యాస్	15 08 421 ఫీల్ ఖానా బేగం బజార్ హైదరాబాద్ హైదరాబాద్ తెలంగాణ 500012	06/02/2024	447053.06
జూబ్లీహిల్స్	103942510241	సుంకేసుల ఆర్ బాబు	తండ్రి సుంకేసుల చౌడ సాహెబ్	8 3 168 8 ఫ్లాట్ నెం. 100 ఫ్లాట్ నెం. 103 స్పెన్సిస్ లైన్ ఎదురుగా రాజీవ్ నగర్, బాలానగర్ మేడ్చల్ మల్కాజిగిరి హైరాబాద్ తెలంగాణ 500018	19/01/2024	481724.42
జూబ్లీహిల్స్	103942510433	సుంకేసుల ఆర్ బాబు	తండ్రి సుంకేసుల చౌడ సాహెబ్	8 3 168 8 ఫ్లాట్ నెం. 100 ఫ్లాట్ నెం. 103 స్పెన్సిస్ లైన్ ఎదురుగా రాజీవ్ నగర్, బాలానగర్ మేడ్చల్ మల్కాజిగిరి హైరాబాద్ తెలంగాణ 500018	09/02/2024	972196.29
జూబ్లీహిల్స్	101042519033	చిలుకూరి రాజేష్	తండ్రి పాండురంగారావు చిలుకూరి	ఫ్లాట్ నెం. 302, బ్లాక్ బి1 5వ ఫేజ్ జనప్రియ అపార్ట్‌మెంట్స్ మియాపూర్ కెవి రంగారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి తెలంగాణ 500049	23/11/2023	166339.75
జూబ్లీహిల్స్	103942511702	చిట్యాల వినోద్‌కుమార్	కేరాఫ్ చిట్యాల లింగయ్య	15 182 5, మంచిర్యాల, మధురానగర్, మంచిర్యాల, అదిలాబాద్, మంచిర్యాల తెలంగాణ 504208	24/05/2024	43072.25
జూబ్లీహిల్స్	103942511273	జి దినేష్	తండ్రి జి చంద్రయ్య	ఎల్ఐజి ఎఫ్ 1 బి3, బాగ్ లింగంపల్లి, ఎల్ఐజి హైదరాబాద్ తెలంగాణ 500044	25/04/2024	249195.17
జూబ్లీహిల్స్	103942511726	కందగట్ల గోపాల్	తండ్రి కె యెల్లయ్య	1 9 236 2, రాంనగర్, ఎస్ ఓ కె యెల్లయ్య, ముషీరాబాద్ హైదరాబాద్ తెలంగాణ 500020	24/05/2024	1534064.64
జూబ్లీహిల్స్	101042519218	రంజిత్ డి	తండ్రి రంజిత్	ఫ్లాట్ నెం. 2703 ఎఫ్ బ్లాక్ మై హోం భూజ ఐకియా ఎదురుగా, గచ్చిబౌలి, షేక్‌పేట హైదరాబాద్ తెలంగాణ 500081	05/12/2023	257581.19
జూబ్లీహిల్స్	103942511934	రంజిత్ డి	తండ్రి రంజిత్	ఫ్లాట్ నెం. 2703 ఎఫ్ బ్లాక్ మై హోం భూజ ఐకియా ఎదురుగా, గచ్చిబౌలి, షేక్‌పేట హైదరాబాద్ తెలంగాణ 500081	10/06/2024	654721.84
జూబ్లీహిల్స్	103942511318	పిల్లల హెచ్ కుమార్	కేరాఫ్ పిల్లల అచ్చయ్య	పిటి నెం. 176బి సత్యానగర్ 14, కొత్తపేట, ఆర్ ఆర్ జిల్లా, రంగారెడ్డి, తెలంగాణ 500035	01/05/2024	114295.39
జూబ్లీహిల్స్	103942511608	రఘు వి వట్టి	కేరాఫ్ రాధా క్రిష్ణ వట్టి	204, ఫ్లాట్ నెం. 204 చంద్ర గంగ ఎన్‌క్లేవ్, ఎ.ఎస్.రావు నగర్, సికింద్రాబాద్, హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి తెలంగాణ 500062	17/05/2024	701486.62
జూబ్లీహిల్స్	103942511539	రఘు వి వట్టి	కేరాఫ్ రాధా క్రిష్ణ వట్టి	204, ఫ్లాట్ నెం. 204 చంద్ర గంగ ఎన్‌క్లేవ్, ఎ.ఎస్.రావు నగర్, సికింద్రాబాద్, హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి తెలంగాణ 500062	17/05/2024	213303.67
జూబ్లీహిల్స్	103942510580	సంగం వెంకటేశం	తండ్రి సంగం అంజయ్య	13-1-3/3/6, అమరినగర్, కొండాపూర్ మండలం, బోరబండ, రంగారెడ్డి, హైదరాబాద్ తెలంగాణ 500018	24/02/2024	64522.53

మిగతా 9లో